తే. అనిన విని లేచి కృష్ణుఁడు నను జూచి
వెంట రమ్మని బలరాము విడిది కేఁగి
హితులఁ బౌరోహితులఁ గూడి యింపుగులుక
మాటలాడెను హలిఁ జూచి మాధవుండు. 27

శా. అన్నా నీ కిది ధర్మమా నె వినుమా యజ్ఞాక్షి యాపుత్రిని
న్నన్నీ చెల్లెలిపట్టి కిత్తు ననుచున్ మోదంబుతోఁ జెప్పఁగా
విన్నా రందఱు దీనిఁ దప్ప మనలు న్విత్తప్పున్నలంచాడ రీ
సన్నాహంబును మాని పార్థుకి వెసన్ జంద్రాస్య నర్పింపవే. 28

క. మేనల్లుఁ డుండ నొరుఁడు, మానిని నీరా దటంద్రు మహిమాధిపులున్
దాన మఱొకరికి నొసఁగుట, మానితగుణధన్య ! నీకు మర్యాదగునే. 29

వ. అని యివ్విధంబున 30

తే. మాధవుఁడు పల్కు వాక్యము లోభపడక, కామపాలుఁడు హరిఁ జూచి కమలనాభ
పాండవులయందు మిక్కిలిపక్షపాతి, కౌరవులపేరు సెప్పఁగాఁ గాదు నీకు. 31

తే. కాంచనాంబర నీవు పెక్కు గాథ లేల, నరునిపుత్రున కే నీవు తిరముగాను
పాండవులు మనకు నత్యంతబాంధవులైన, గౌరవులు నట్టిమిత్రులు గారె తలఁప. 32

తే. పంచభక్ష్యాన్నములు మాని పద్మనేత్ర, కుమతు లెవ్వరైనఁ గసుగాయఁ గోరఁగలరె
రాజ్యవైభవమున నుండు రాజరాజు, సుతున కగుఁగాక అర్జునసుతున కేల 33

క. అని పల్కిన బలరామునిఁ, గను గొని కను లెఱ్ఱఁజేసి కనలినమతితో
వనజదళాక్షుం డిట్లను, వినఁ జిగా నట్టిపల్కు విహితమె పలుకన్. 34

తే. కుంతితనయునిపై నీకుఁ గోప మున్న, సుదతి నీకిష్టమైనట్టి కోట నిమ్ము
కవ్వడియును భీముఁ డిర్వురుఁ గదిసినపుడు, గౌరవులు నీవుఁ బడుపాటుఁ గందుగాక.

వ. ఇవ్విధంబునఁ గృష్ణుండు రోహిణేయుని హేతుగర్భంబుగాఁ బలికి నిజసహోదరిం
జూచి సుభద్రా తాలాంకుఁడు పలికినపల్కుల స్వారస్యంబు దెలిసెఁగదా నీకు ది
క్కుగలచోటి కరుగుమని డిగ్గన లేచి రథాంగపాణి తనమందిరంబున కేఁగె ; నాస
మయంబున. 36

సీ. తరుణి సుభద్ర యాతాలాంకు నీక్షించి అన్న నావిన్నపం బాలకింపు
వేడ్క నీతోఁ జాల వియ్య మొందెద నంచు నెమ్మదిలో నేను నమ్మియుంటి
బలిబావమఱఁదులు ఫలము లన్నము గాఁగ వనవిహారము సల్ప వారి దలఁచి
చింతించుచున్నది చింతలెల్లను బాసి మీయన్ననలచేత మెలఁగుచుండు
తే. మగువ నిచ్చెద నని చెప్పి మఱచి నేఁడు, పరుల కిచ్చెద నని పల్క భవ్య వగుచె
సిరియు లేమియు వెన్నెల చీకటరయ, వీరసాధన కరుణించి చేడె నిమ్ము. 37

డీఘటోత్కచుని జయించుట యింద్రాదుల కసాధ్యం బదియునుంగాక రేవెల్లు
రేకం దెచ్చుట కీవు చనిన సౌభద్రునకుఁ బలికిఁ గండం గనినవిధం బగుట నిశ్చ
యం బనంతరంబు బ్రతికివచ్చుట కసాధ్యంబుగానుండు నని చెప్పి దామోదరుండు
వెండియు నిట్లనియె. 79

క. కానకభూములఁ బత్నియుఁ, సూనుఁడువిహరించువిధము సురముని దెలుపన్
వానరపతికెక్కమువాఁ, డీనినపులివోలె వచ్చు నెఱుఁగవె యతనిన్. 80

వ. అదియునుం గాక. 81

క. వనసూకరంబు కొఱకై, మినుసిగదయ్యంబుతోడ మిక్కిలికయ్యం
బొనరిచి పాశుపతాస్త్రం,బును బడసినపార్థుఁ బోలుభూపతి గలఁడే. 82

తే. అధనంజయు జంటగా నరుగుదెంచు, బకహిడింబులఁ ద్రుంచిన బాహుబలుఁడు
వసుధ వినుచాలి సంతోషవార్ధిఁ దేలి,వరధనంజయు జంటయై వచ్చినట్లు. 83

క. ధృతరాష్ట్రపుత్త్ర కానన, వితతిన్ గుమలించి వరుస విజయానలుఁ డీ
క్షితి కెల్ల ధర్మసూనునిఁ, బతిఁగా నొనరించు సురలు ప్రస్తుతి సేయన్. 84

వ. కావున. 85

సీ. ఉరుమృగేంద్రస్వనాముల్లక గోమాయువులను శేకొనువానిచెలువు దోఁప
వినతాత్మజుని మేటివిశ్వాసమును మాని చెలిమి కాకులతోడఁ జేసినటుల
ఖండనరిపుకాండఖండనుం డగుపార్థు వియ్య మందక నీవు పెట్టి వగుచుఁ
జెడుగుమనుజులతోడఁ జేసినవియ్యంబు కొనసాఁగునే పట్టికోర్కె గాక
తే. ఆదురాత్మకు లీపురి కరుగుదెంచు, ఫలము యాదవులకుఁ గొంత ప్రాప్తమయ్యె
ననిన విని రాముఁడౌను కా దనక శిరము, వంచి తర్జని నాసిపై నుంచియుండె. 86

వ. అనసమయంబున. 87

సీ. అపదాగతిశాత్రుఁ డతిరౌద్రమూర్తియై తనమాయఁ జేసిన దానఁజేసి
పుడమి కుమ్మరసానవోలికె దిర్దిరఁ దిరిగె నంబరమెల్ల ధరణిఁ బడిన
విధమయ్యె మెఱుపులు విస్తారముగఁ దోఁచెఁ దోఁడనె పిడుగులు దొరఁగె నవుడు
ప్రజలెల్ల దిగులొంది ప్రళయకాలం బని చిత్రరూపంబుల చెలఁవుదోఁప
తే దీనులై యున్నవారలఁ జేరి చూచి, దానవేశ్వరుఁ డావేళ దశసహస్ర
కింకరులఁ బంప వారలబింక మవర, బలుసియిలుఁజొచ్చి రందఱు పార్థివేంద్ర. 88

క. బకవైరిసుతుని బలగము, ప్రకటంబుగఁ జేసినట్టిపను లేమందున్
సకలపదార్థము లన్నియుఁ, బకరాలయమందు వైచి మఱి యాపురిలోన్. 89

క. చరియించుచు రాక్షసులో, ఖరకరుఁ డనురక్కసుండు కడుకోపమునన్
గురుపలితమ్మునిఁ గనుఁగొని, దురితాత్ముఁడ వీవు మున్ను ద్రుపదాత్మజకున్. 90

